క్లుప్తంగా

భారీ మెజార్టీతో గెలిపించాలి



డోర్నకల్: బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పని చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కోరారు. మండలంలోని ముల్కలపల్లి, రావిగూడెం, పెరుమాళ్లసంకీస, తోడేళ్లగూడెం తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే ఆదివారం పర్యటించి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల ఇళ్లకు వెళ్లి వారితో సమావేశమయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ, ఎంపీపీ బాలునాయక్, జెడ్పీటీసీ సభ్యురాలు పాడిశెట్టి కమలారామనాథం, వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి, మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక



అశోక్, అధ్యక్షుడు

నెహ్రూసెంటర్: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా అజోత్ అశోక్, ప్రధాన కార్యదర్శిగా జలగం ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా ఇరుగు వెంకటేష్, తోట రమేష్, జోరుక వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా శేఖర్, అశోక్, మహేందర్, మాగం లోకేష్, కోశాధికారిగా బాలు ఎన్నికయ్యారు.

కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి



దంతాలపల్లి: డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యానాయక్ కుటుంబ పాలన అంతం చేయడమే లక్ష్యమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్య సంగీత అన్నారు. బీజేపీ డోర్నకల్ టికెట్ ప్రకటించడంతో మండల కేంద్రంలో ఆదివారం ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలో వెనుకబడిన జాతులవారు ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, తాడ పూర్ణచందర్‌రెడ్డి, మహిళ మండల మోర్చా అధ్యక్షురాలు సారారెడ్డి రాణి రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యం

నెల్లికుదురు: బీఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల యాదవరెడ్డి కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నెల్లికుదురు పట్టణ అధ్యక్షుడిగా రత్నపురం యాకయ్యను ఏకగ్రీవంగా ప్రకటించారు. మండలంలోని మూడు గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులను ప్రకటించారు.

ముస్లింల అభివృద్ధికి పెద్దపీట

డోర్నకల్: బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం, మైనారిటీ వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. స్థానిక యాదవనగర్‌లో ఆదివారం మాట్లాడుతూ.. ముస్లిం వర్గాలకు చెందిన ప్రజలంతా బీఆర్ఎస్‌ను గెలిపించాలని తీర్మానించాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కౌన్సిలర్లు పర్వీన్ సుల్తానా, పోటు జనార్దన్, బోరగల్ల శరత్, అశోక్, కోఆప్షన్ సభ్యులు అజిత్‌మియా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కురవి: డోర్నకల్ నియోజకవర్గంలోని తండాల్లో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య హరినాయక్, జిల్లా నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం సమావేశం భూక్య దేవానాయక్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో హనుమాన్ నాయక్, రాజా నాయక్, రమేష్ నాయక్, స్వామి నాయక్, వెంకన్ననాయక్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న బాలిక మృతి



గూడూరు: మండలంలోని గుండెంగ శివారు గాంగ్లతండాకు చెందిన తిలావత్ బిందు (11) అనే బాలిక డెంగీతో ఆదివారం వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ

గూడూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చిన్నగూడూరు: మండల కేంద్రంలో..



మహబూబాబాద్ అర్బన్: ఈదులపూసపల్లిలో ..





మానుకోటలో..

జిల్లా వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయాన్నే ప్రతి ఇంట్లో గౌరమ్మను పూజించి తంగేడు, వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మను పేర్చారు. సాయంత్రం చెరువులు, ఆలయాల వద్ద కోలాటాలు, నృత్యాలతో వెళ్లి రావమ్మా బతుకమ్మ.. అంటూ ఆడి చెరువుల్లో నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: బతుకమ్మ పేరుస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత



నెల్లికుదురు: బతుకమ్మతో యువతి



గూడూరు: దుర్గాదేవి విగ్రహంతో..



మానుకోటలో బతుకమ్మతో మహిళలు..



మానుకోటలో బతుకమ్మతో వెళ్తున్న యువతి



కురవి: బతుకమ్మతో యువతి



తొర్రూరు: బతుకమ్మతో యువతి



బతుకమ్మతో చిన్నారి



గార్ల: బతుకమ్మ ఎత్తుకున్న ఎమ్మెల్యే హరిప్రియ



తొర్రూరు: బతుకమ్మ ఆడుతున్న మంత్రి దయాకర్‌రావు



డోర్నకల్‌లో..



కేసముద్రంలో..



గంగారం: మదగూడెంలో..



కురవి: పెద్ద చెరువు కట్ట వద్ద..



మరిపెడ రూరల్: గిరిపురంలో బతుకమ్మ ఎత్తుకున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్



మహబూబాబాద్ రూరల్: పర్వతగిరిలో..



గూడూరు: బతుకమ్మలతో మహిళా కానిస్టేబుల్లు



నెల్లికుదురు: చిన్ననాగారంలో..



బయ్యారం: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కురవి: అయ్యగారిపల్లిలో పెద్ద బతుకమ్మతో మహిళలు



గార్ల: పెద్ద బతుకమ్మ వద్ద మహిళలు



పెద్దవంగర మండల కేంద్రంలో..



నర్సింహులపేట: కారుపై బతుకమ్మ..



మరిపెడ: భారీ బతుకమ్మతో మహిళలు



తొర్రూరు రూరల్: గుర్తూరులో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



మహబూబాబాద్ అర్బన్: సునార్ బజార్ వద్ద బతుకమ్మలతో మహిళలు



మహబూబాబాద్ రూరల్: మల్యాల గ్రామంలో..

సీఎం సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

గూడూరు: ఈనెల 27 వ తేదీన మానుకోటలో జరుగబోయే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధించాక సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం, ప్రజలు ఎంతో అభివృద్ధి సాధించారన్నారు. ప్రతీ కార్యకర్త గూడూరు మండలం నుంచి సుమారు 15వేల మందిని సభకు తరలించాలని కోరారు. అదేవిధంగా తన పదవీ కాలంలో కొంత మంది నాయకులు చిన్న చిన్న మాటలకు మనస్పర్థలు పెట్టుకొని దూరంగా ఉంటున్నారని, పార్టీలో అవన్నీ సహజమని, దసరా తరువాత అందరూ కల్సి కట్టుగా పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తారన్నారు. తన వల్ల ఇంకా ఎవరికైనా బాధ కల్గితే అన్నీ మరిచి పార్టీ కోసం పనిచేయాలని, బాధ కల్గితే మన్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేం వెంకటక్రిష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆజె వీరన్న, నూకల సురేందర్‌యాదవ్, లెక్కల యశ్‌పాల్‌రెడ్డి, నర్సింహానాయక్, జలగం సంపత్‌రావు, సమ్మక్క, బోడ కిషన్‌నాయక్, రహీంపాషా పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



మాట్లాడుతున్న ఎండి.రజియా

నెహ్రూసెంటర్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షురాలు ఎండి.రజియా అన్నారు. నవంబర్ 7వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎండి.రజియా మాట్లాడుతూ.. మాదిగ, మాదిగ ఉప కులాలు వర్గీకరణ లేకపోవడం మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంద కృష్ణమాదిగ చేపట్టిన రథ యాత్ర ఈ నెల 25వ తేదీన మహబూబాబాద్ జిల్లాకు వస్తున్న నేపథ్యంలో ఇంటికొకరు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ పోలెపాక ప్రవీణ్ మాదిగ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పతనం తప్పదు



క్రికెట్ ఆడుతున్న హుస్సేన్‌నాయక్

నెల్లికుదురు: యువతను గాలికి వదిలేసి అవినీతితో కుటుంబ పాలన సాగిస్తున్న బీఆర్ఎస్‌కు పతనం తప్పదని గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. మండలంలోని సీతారాంపురం, రామన్నగూడెం గ్రామాలల్లో పల్లె పల్లెకు బీజేపీ ఇంటింటికి హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగాఆయన పర్యటించారు. తారాసింగ్ బావి తండా శివారు అవుసలి తండాలో యువకులతో కలసి క్రికెట్ ఆడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వివిధ గ్రామాలల్లో బీజేపీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చందు రాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

గార్ల: అత్తగారి ఇంటికి వెళ్లి వచ్చి ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన ఆదివారం పీక్లీతండాలో చోటుచేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్ల మండలం పీక్లీతండాకు చెందిన భూక్యా సూక్యా (43) 2 రోజుల క్రితం కారేపల్లి మండలం మేకలతండాలోని అత్తగారి ఇంటికి వెళ్లి శనివారం తండాకు వచ్చాడు. ఇంటికి వచ్చినప్పటి నుంచి ఆరోగ్యం బాగోలేదు. కుటుంబ సభ్యులు ఆర్ఎంపీ డాక్టర్‌ను పిలిపించి వైద్యం చేయించారు. అయినా సూక్యా ఆదివారం మృతిచెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడి అన్నదమ్ములు లక్ష్మణ్, బాబులు అన్న మృతిపై అనుమానం ఉందని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చెరువులో పడి గొర్రెలకాపరి..

నెల్లికుదురు: ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెదిన గజ్జి చేరాలు (55) తన గొర్రెలను చెరువులో శుభ్రం చేయడాని తీసుకెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో పడి నీటిలో మునిగి మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

విద్య, వైద్యం, ఉద్యోగాలే లక్ష్యం



మహబూబాబాద్ అర్బన్: విద్యా, వైద్యం ఉద్యోగం లక్ష్యంగా బీఎస్పీ మేనిఫెస్టో ఉందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆదివారం ఎన్నికల మేనిఫెస్టోను నాయకులు విడుదల చేశారు. విద్యార్థులకు ప్రతీ మండలానికి ఒక ఇంటర్నేషనల్ పాఠశాల, 10లక్షల ఉద్యోగాలు, మహిళలల పేరు మీద ఎకరం భూమి, గల్ఫ్ కార్మికుల కోసం ప్రతీ ఏడాది రూ. 5వేల కోట్ల బడ్జెట్ కేటాయింపు ఉంటుందన్నారు. రూ.15లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం, టీఎస్‌పీఎస్సీ బోర్డు రద్దు, మొత్తం 10 ముఖ్యమైన హామీలు మేనిఫెస్టోలో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ విజయ్ కాంత్, ఉపాధ్యక్షుడు తగరం నాగన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్, జిల్లా ఈసీ సభ్యులు, చాణక్య, శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ఎస్సీల జీవితాల్లో వెలుగులు

కురవి: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్‌తోనే ఎస్సీల జీవితాల్లో వెలుగులు నిండుతాయని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజనీకాంత్ అన్నారు. ఆదివారం సీరోలు మండలం కొత్తూరు (సీ) గ్రామంలో ఎస్సీ సెల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిప్పరపల్లి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా రాయభారపు వినయ్, ఉపాధ్యక్షులుగా అన్నెపర్తి వెంకటేష్, సురేష్, కార్యవర్గ సభ్యులుగా రాము, శ్రీను, మస్తాన్, వేణు, వీరన్న, ఎల్లయ్యలను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

కేసముద్రం: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్ అన్నారు. ఆదివారం మండలంలోని లాలుతండా జీపీలో వివిధ పార్టీల నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారు. వాంకుడోతు శ్రీరామ్‌నాయక్, శ్రీను, విజయ్, భద్రు, మనోజ్‌తోపాటు పలువురికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు లోకేష్, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొమురం భీం జయంతి వేడుకలు



మహబూబాబాద్ అర్బన్: కొమురం భీం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్: జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం, స్వయం పరిపాలన కోసం, రాజ్యాలను ఎదిరించిన గొప్ప పోరాట యోధుడు కొమురం భీం జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ బద్రి నాయక్, గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, న్యాయవాది వాసం ఆనంద్, తుడుందెబ్బ మహిళా అధ్యక్షురాలు వట్టం భాగ్యమ్మ, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ రవికుమార్, ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిప్పర్తి శ్రీధర్, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు తేజావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.